# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు




పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి : కలెక్టర్ 2



సంపుటి : 01 | సంచిక : 171 | వరంగల్ | గురువారం, 26 మార్చి 2026 | పేజీలు : 02




## ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని వినతి

**పాలకుర్తి టౌన్, పాలకుర్తి వాణి :** పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి దిశగా కీలక అడుగు పడింది. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి దేవాదాయ, పర్యావరణ & అటవీ శాఖ మంత్రి కొండా సురేఖను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ అభివృద్ధికి సంబంధించిన పలు పనుల ప్రతిపాదనలను మంత్రికి వివరించారు. ఆలయానికి వచ్చే భక్తులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించిన ఎమ్మెల్యే, ముఖ్యంగా కాలి నడక మార్గం, మెట్లు, పాత్‌వే, కళ్యాణ మండపం నిర్మాణం, అఖండ జ్యోతి, 200 కిలోలీటర్ల సంప్ వంటి మౌలిక వసతుల అవసరాన్ని ప్రస్తావించారు. రూ.4.65 కోట్ల నిధులు మంజూరు చేయాలని కోరుతూ అధికారిక లేఖను మంత్రికి అందజేశారు. వినతిని స్వీకరించిన మంత్రి కొండా సమస్యను సానుకూలంగా పరిశీలించి, అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

### ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చడం

# ఆటో డ్రైవర్ల ప్రధాన బాధ్యత

- వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్

**హనుమకొండ, పాలకుర్తి వాణి :** ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడం ఆటో డ్రైవర్ల ప్రధాన బాధ్యత అని, వరంగల్ కమిషనరేట్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణతో పాటు ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని సిపి సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. రోడ్డు ప్రమాదాలను నివారణకై రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చర్యలలో భాగంగా, “ఆరైవ్ అలైవ్” (Arrive Alive) కార్యక్రమాన్ని నేటి నుండి ఈ నెల 31వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాజీపేట రైల్వే ఆడిటోరియంలో వరంగల్ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సీపీ మాట్లాడుతూ, ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలను



కచ్చితంగా పాటించాలని, అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్ వలన జరిగే ప్రమాదాలను నివారించాలని సూచించారు. సెంట్రల్ జోన్ డిసిపి దార కవిత, ట్రాఫిక్ అదనపు డీసీపీ ప్రభాకర్ రావు, ట్రాఫిక్ కాజీపేట ఏసీపీలో సత్యనారాయణ, ప్రశాంత్ రెడ్డి, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు వెంకన్న, సీతారెడ్డి, సుజాత తో పాటు కాజీపేట ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745








# పరిసరాలు పరిశుభ్రం గా ఉండాలి

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**జనగామ, పాలకుర్తి వాణి :** కలెక్టర్ సందీప్ కుమార్ ఝా జనగాంలోని మైనారిటి సంక్షేమ గురుకులంని ఆకస్మికంగా సందర్శించారు. ముందుగా స్టాఫ్ రూమ్ ని చెక్ చేసి.. ఆ తరవాత పదవ తరగతి విద్యార్థుల దగ్గర కి వెళ్లి మాథ్స్ పరీక్ష కి ఏవిధంగా ప్రిపేర్ అవుతున్నారని అడిగి తెలుసుకున్నారు. DSDO విక్రమ్, హౌసింగ్ పీడీ మాతృ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## వావిలాల దుర్గమ్మ సన్నిధిలో ఎర్రబెల్లి పూజలు

**పాలకుర్తి టౌన్, పాలకుర్తి వాణి :** మండలంలోని వావిలాల గ్రామంలో దుర్గమ్మ వేడుకల్లో మాజీ మంత్రి దయాకర్ రావు పాల్గొని సందడి చేశారు. పాడి పంటలు సంమృద్ధిగా, సల్లగా చూడు తల్లి అని అమ్మవారిని కోరినట్లు మాజీ మంత్రి తెలిపారు. ఎర్రబెల్లితో చిన్నారులు, మహిళలు సెల్ఫీలు దిగడానికి పోటీపడ్డారు. అటు ఆయన కూడా స్థానికులను పేరుపేరునా నవ్వుతూ పలకరించి ఆకట్టుకున్నారు.

## పండుగ వేడుకల్లో ఝాన్సీరెడ్డి

పాలకుర్తి, పాలకుర్తి వాణి : జనగామ జిల్లా పాలకుర్తి మండలం వావిలాలలో దుర్గమ్మ పండుగతో పాటు కంట మహేశ్వర స్వామి పండుగను నిర్వహించారు. టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలతో కలసి పండుగ వేడుకల్లో పాల్గొని, వారి సంతోషాలను పంచుకున్నారు. గ్రామంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొని ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారన్నారు.



# ఉపాధి చట్టాన్ని నిర్వీర్యం చేయొద్దు

**పాలకుర్తి, పాలకుర్తి వాణి :** ఎన్నో ఏళ్లుగా పోరాడి సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని దాని స్థానంలోనే వి బి జి రామ్ జి పథకాన్ని తీసుకొచ్చి గ్రామీణ పేదలను తీవ్ర అన్యాయానికి గురిచేసిందని వెంటనే పథకాన్ని రద్దు చేసి ఎంజి ఎన్ ఆర్ ఇ జి ఏను పటిష్టంగా అమలు చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కమిటీ సభ్యులు ఏదునూరి మదర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాలకుర్తి మండలంలోని ఈరవెన్ను గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను పరిశీలించారు. అనంతరం జరిగిన ఉపాధి కూలీల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు, గాదరి పోచయ్య, కొడిశాల యాదగిరి, కొడిశాల సోమయ్య, ఎల్లయ్య, గాదరి పోశయ్య, గాదరి ఎల్లయ్య, కొడిశాల యాదగిరి, గాదరి అండాలు, గాదరి ధనమ్మ, గాదరి పిచ్చమ్మ, అనసూర్య తదితరులు పాల్గొన్నారు.




## హైదరాబాద్‌లో పెట్రోల్, డీజిల్ కొరత లేదు

**హైదరాబాద్, పాలకుర్తి వాణి :** రాజధాని కేంద్రంలో పెట్రోల్, డీజిల్ కొరత లేదని, సోషల్ మీడియాలో వస్తున్న వదంతులను నమ్మవద్దని సీపీ సజ్జనార్ తెలిపారు. కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ప్రజలు అనవసరంగా పెట్రోల్ బంకుల వద్ద క్యూ కట్టవద్దని సూచించారు. ఈ ప్రకటన ద్వారా ప్రజల్లో నెలకొన్న ఆందోళనను తగ్గించే ప్రయత్నం చేశారు.




## డీసీపీ ఆకస్మిక సందర్శన

**పాలకుర్తి, పాలకుర్తి వాణి:** డిసిపి రాజమహేంద్ర నాయక్, వర్ధన్నపేట ఎసిపి నరసయ్య, పాలకుర్తి సిఐ జానకిరామ్ రెడ్డి, ఎస్సై పవన్ కుమార్ మండలంలో ప్రమాదకర మూలమలుపుల వద్ద చెట్లను తొలగించి సరి చేయించారు. సిద్ధార్థ విద్యాలయంలో ప్రత్యేక కార్యక్రమంలో వారు పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు. వాల్మిడిలో నేడు జరిగే శ్రీరామ నవమి వేడుకల ఏర్పాట్లను పోలీసు ఉన్నతాధికారులు సందర్శించి పర్యవేక్షించారు. కళ్యాణం ఏర్పాట్లను పరిశీలించారు.



## కొత్త పాలకవర్గం నీటి కొరత లేకుండా నిర్ణయం

**పాలకుర్తి టౌన్, పాలకుర్తి వాణి:** ప్రజలు ఎండాకాలం వేసవి తాకిడికి గురి కాకుండా ప్రతి ఒక్కరికి ఎల్లవేళలా నీరు అందలనే ఉద్దేశంతో మండల కేంద్రంలోని పురాతన బావులు, బోర్లకు మోటార్ లు బిగించాలని గ్రామ పంచాయతీ సర్పంచ్ కమ్మగాని విజయ నాగన్న గౌడ్, ఉప సర్పంచ్ గాదేపక కిరణ్ సభ్యులతో కలిసి నిర్ణయించారు. పాలకవర్గం ఏకధాటిగా ఒక్కరై పాడుబడిన బావులను, బోర్లను సందర్శించి రెండు మూడు రోజుల్లో నీటి కొరత లేకుండా చేస్తామని మోటర్లను బిగిస్తామని నిర్ణయం తీసుకున్నారు. వార్డ్ సభ్యులు,కమ్మగాని. శ్రీకాంత్ గౌడ్, మామిండ్ల కవిత శోభన్, కత్తి. దస్తగిరి,సలేంద్ర రమా సోమన్న, కమ్మగాని సుధాకర్ గౌడ్, ఎలమ కంటి స్వప్న సతీష్, దాసరి అనూష మధు, జలగం మమతా నరేష్, గ్రామపంచాయతీ కార్యదర్శి రుబేనా బేగం, పరంజ్యోతి పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

**స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి వాణి :** మండలంలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్న కే సుజాత స్వచ్ఛంద పదవి విరమణ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు బ్యాగులు అందజేశారు. ఈ బ్యాగులను ఎంఈఓ కొమురయ్య చే విద్యార్థులకు అందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు షరీఫ్ ఉన్నిసా, ఉపాధ్యాయులు రఘు, ప్రమోద్ రెడ్డి,కాంప్లెక్స్ హెచ్ఎం సంపత్ తదితరులు పాల్గొన్నారు.




## పాలకుర్తిలో రక్తపింజర కలకలం

**పాలకుర్తి టౌన్, పాలకుర్తి వాణి :** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో రక్త పింజర పాము కలకలం రేపుతోంది. బుధవారం రాత్రి మండల పరిషత్, తాసిల్దార్ కార్యాలయాల్లో రక్తపింజర పాము పలువురికి తారాసపడింది. రాత్రిపూట కార్యాలయ ప్రాంగణంలో సంచరిస్తుండడంతో పలువురు స్థానికులు చూసి భయభ్రాంతులకు గురయ్యారు. రక్త పింజర పాము ఎంతో విషపూరితమైందని, కార్యాలయ సిబ్బంది, అధికారులు అప్రమత్తంగా ఉండాలని స్థానికులు కోరుతున్నారు.



Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341